క్లుప్తంగా

మానవత్వం చాటిన అశోక్



శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన భారత జాగృతి రాష్ట్ర నాయకుడు, సామాజిక సేవకుడు అమ్మ అశోక్, పరకాల మండలంలోని పోచారం గ్రామానికి చెందిన ఎనుముల సులోచనకు రక్త దానం చేసి మానవత్వం చాటుకున్నాడు. అయితే అమ్మ అశోక్ ఇప్పటి వరకు 45సార్లు రక్త దానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. కాగా అశోక్‌ను పలువురు అభినందించారు.

ఎస్సై మృతికి కారకులైన వారిని సస్పెండ్ చేయాలి

శాయంపేట : ఖమ్మం జిల్లాల్లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ మృతికి కారకులైన వారిని సస్పెండ్ చేసి శిక్ష పడేలా చూడాలని బహుజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలీస్ శాఖలో కింది స్థాయి ఉద్యోగులపై పైస్థాయి అధికారులు వేధింపులు, కక్ష సాధింపు చర్యలు చేయడంతో మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. అనంతరం శ్రీనివాస్ మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

నిషేధిత గుట్కాలు స్వాధీనం



ఐనవోలు : నిషేధిత గుట్కాలు విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు మండలంలోని పంథిని గ్రామంలో ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.33,015 విలువ గల నిషేధిత గుట్కాలు, అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని తమ్మి లక్ష్మినారాయణపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నేడు ఎంపీటీసీ, సర్పంచ్‌లకు వీడ్కోలు

శాయంపేట : స్థానిక ఎంపీపీ, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్‌ల పదవీకాలం పూర్తికావడంతో నేడు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఫణిచంద్ర ఆదివారం ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 10గంటలకు ఎంపీపీ, ఎంపీటీసీలు, మండలంలోని 24 గ్రామాల సర్పంచ్‌లకు వీడ్కోలు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొంటారని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

అదృశ్యం కేసు నమోదు



అరూరి అనిల్

ఐనవోలు : మండలంలోని కక్కిరాలపల్లికి చెందిన అరూరి అనిల్ కనిపించడం లేదని అతడి తల్లి ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. అనిల్ తనకు జ్వరం ఉందని ఆస్పత్రిలో చూపించుకు వస్తానని తల్లిదండ్రులకు చెప్పి ఈ నెల 3వ తేదీన ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. తిరిగి రాకపోవడంతో అతడి సెల్‌ఫోన్‌కు తల్లిదండ్రులు బాబు, జ్యోత్స్న ఫోన్ చేయగా స్విచాఫ్ వచ్చింది. బంధువులు, తెలిసిన వారి వద్ద వాకబు చేయగా అనిల్ ఆచూకీ లభించలేదు. దీంతో అనిల్ తల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 87126 85030, 87126 85244 నంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు పేర్కొన్నారు.

కారు ఢీకొని.. మహిళకు తీవ్రగాయాలు

కాజీపేట అర్బన్: రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్తున్న మహిళను కారు ఢీ కొట్టింది. స్థానికులు, 108 అంబులెన్స్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. రాంపూర్‌లోని సాక్షి దినపత్రిక కార్యాలయంలో పని చేస్తున్న జ్యోతి ఆదివారం సాయంత్రం పని ముగించుకుని ఇంటికి వెళ్లేందుకు రోడ్డు వెంటనడుస్తుంది. ఈక్రమంలో అటుగా వస్తున్న ఓ కారు జ్యోతిని ఢీ కొట్టింది. దీంతో తీవ్రగాయాలపాలైన జ్యోతి రోడ్డుపక్కన పడిపోయింది. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందజేశారు. కాజీపేట అంబులెన్స్ హుటాహుటిన చేరుకుని గాయాలపాలైన జ్యోతికి ప్రథమ చికిత్సచేసి మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. జ్యోతిని ఆస్పత్రికి తరలించడంలో చొరవచూపిన 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శివకుమార్, పైలట్ కుమారస్వామిలకు జ్యోతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

వరినాట్లు షురూ..

- 6,300 హెక్టార్లలో వరిపంట సాగు
- మోతాదుకు మించి ఎరువులు వాడకూడదు: ఏఓ



బురదగొర్రు తొలుతున్న రైతు



పొలంలో నాటు వేస్తున్న కూలీలు

ఎల్కతుర్తి : అదను దాటితే వరినారు ముదిరి దిగుబడి తగ్గుతుంది..వరి మొలకుల అలికిన దగ్గరి నుంచి దాదాపు 25 రోజుల్లోపు వరి చేయడం వల్ల లేత నారుతో ఎక్కువ పంట దిగుబడి వస్తుందని అన్నదాతలు వరినాటడం మొదలుపెట్టారు. దీంతో ట్రాక్టర్లతో పొలాన్ని దమ్ము చేస్తున్నారు. బురద మొదలు నుంచి వారంలోగా వరినాట్లు వేయడం పూర్తి చేస్తున్నారు. అయితే వానాకాలం సీజన్ కావడంతో మండల కేంద్రంలో వరినాట్లు వేయడం ప్రారంభమైంది. రోహిణి కార్తె నుంచే పలుచోట్ల రైతులు నారుమడులు దున్ని వరి మొలకలు అలికారు. ఆరుద్ర కార్తె నాటికి నాటువేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. దీంతో వ్యవసాయ బావుల కింద రైతులు వరినాట్లు వేస్తున్నారు. వర్షపు నీటిపై ఆధారపడిన అన్నదాతలు భారీ వర్షం, ఎస్సారెస్పీ కాల్వ నుంచి సాగునీరు విడుదల కోసం ఎదురుచూస్తున్నారు. మండల పరిధిలో మొత్తం 19 గ్రామపంచాయతీలు, మూడు అనుబంధ గ్రామాలున్నాయి. ఇందులో మొత్తం 7,800 హెక్టార్ల సాగు విస్తీర్ణం ఉండగా 6,300ల హెక్టార్లలో వరి, 1,600 హెక్టార్లలో పత్తి, మిగతా మామిడి, ఇతర పంటలు సాగు చేస్తున్నారు. అయితే 9 గ్రామాలు ఎస్సారెస్పీ ఆయకట్టు కింద ఉండగా మరో 10 గ్రామాలు పూర్తిగా మెట్ట ప్రాంతంలో ఉన్నాయి. యాసంగి సీజన్‌లో సాగుచేసిన వరిపంట చేతికందినప్పటికి అకాల వడగండ్ల వర్షాలకు పలుచోట్ల ధాన్యం వర్షానికి తడిసిపోయి కొంత నష్టం వాటిల్లింది. పంటలు సైతం దెబ్బతిన్నాయి. దీంతో రైతులంతా ఈ వానాకాలం సాగుపై ఆశలు పెంచుకొని వరినాట్లు ప్రారంభించారు. మరికొంత మంది రైతులు నారు మడులు దున్ని వరిమొలక చలుకుతున్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసినట్‌లెతై మండల వ్యాప్తంగా వరినాట్లు ఊపందుకోనున్నాయని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. పత్తిపంట సాగుచేసిన రైతులు కూలీల సహాయంతో చెలకల్లో కలుపులు తీయిస్తున్నారు.



నారు తీస్తున్న మహిళలు

సాగునీరు విడుదల చేయాలి



వ్యవసాయ బోరుబావి కింద నాలుగు ఎకరాల్లో వరినాట్లు వేస్తున్నా. ఇప్పటి వరకు సరైన వర్షపాతం నమోదు కాలేదు. బోరు బావిలో వచ్చిన నీటితో నాటు వేయడం జరుగుతుంది. ఎస్సారెస్పీ కాల్వ ద్వారా సాగు నీటిని విడుదల చేసినట్‌లెతై సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి సాగునీటిని విడుదల చేయాలి.

- అల్లకొండ రాజు, రైతు, ఎల్కతుర్తి

అధికంగా ఎరువులు వాడకూడదు



వరి సాగులో మోతాదుకు మించి రసాయన ఎరువులు అధికంగా వాడొద్దు. వీలైనంత వరకు సేంద్రియ ఎరువుల వాడకం వైపు మొగ్గు చూపాలి. పచ్చిరొట్ట, వర్మి కంపోస్టు ఎరువులను విరివిరిగా వాడాలి. దీంతో భూసారం పెరిగి అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుంది. దుక్కి దున్నినప్పుడు నాటుకు ముందు డీఏపీ చల్లుకోవాలి. నారుమడిలో కార్బోఫిరాన్ గుళికలు నారుమడికి 800 గ్రాములు చల్లినట్‌లెతై వరికి మోగి పురుగు ఆశించకుండా ఉంటుంది. నాటు వేసే ముందు ముదిరిన నారు కాకుండా లేత నారు వేసుకోవాలి.

- రాజ్‌కుమార్, ఏఓ, ఎల్కతుర్తి

గ్రీన్‌ఫీల్డ్ హైవేను అడ్డుకోవాలి

- ఎంపీ కడియం కావ్యకు రైతుల వినతి



ఎంపీ కావ్యతో గ్రీన్‌ఫీల్డ్ బాధిత రైతులు

పరకాల : ఉమ్మడి వరంగల్‌లోని నాలుగు జిల్లాల మీదుగా నిర్మించ తలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిని అడ్డుకోవాలని గ్రీన్ ఫీల్డ్ బాధిత రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎంపీ కడియం కావ్యను ఆదివారం హనుమకొండలోని ఆమె నివాసంలో గ్రీన్ ఫీల్డ్ రైతులు కలిసి వినతిపత్రం అందజేశారు. నాలుగేళ్లుగా కేంద్ర ప్రభుత్వ అధికారులు జాతీయ రహదారి నిర్మాణానికి రైతుల పంటపొలాల్లో సర్వేలు చేసి హద్దులు ఏర్పాటు చేస్తుండగా అడ్డుకోవడం జరుగుతుందన్నారు. అయినప్పటికీ బలవంతంగా భూసేకరణ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తరతరాలుగా వ్యవసాయ వృత్తితో జీవనం సాగిస్తున్న రైతు కుటుంబాలకు భూములు పోతే బతికే దిక్కులేకుండా పోతుందని కావ్య ఎదుట తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రీన్‌ఫీల్డ్ బాధిత రైతులు రామచంద్రరావు, రాజిరెడ్డి, నల్లపు దేవేందర్, మంద సంధ్య, అయిలి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పెళ్లికావడం లేదని యువకుడి ఆత్మహత్య



బాబు మృతదేహం

పరకాల : పెళ్లికావడం లేదన్న మనస్తాపంతో ఓ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలం నాగారంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. సీఐ క్రాంతికుమార్ తెలిపిన కథనం ప్రకారం.. మండలంలోని నాగారం గ్రామానికి చెందిన చెక్క బాబు(27) హైదరాబాద్‌లోని మియాపూర్ మెట్రో స్టేషన్‌లో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. 22 ఏళ్ల క్రితమే తండ్రి చనిపోవడంతో తల్లితో కలిసి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. అయితే బాబు తన సొంతూరు నాగారం వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చాలా సార్లు తనకు పెళ్లి కావడం లేదని బాధపడుతుండేవాడని, అదే బాధతో ఇంటికి వచ్చి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు అతడి తల్లి పరకాల పోలీసులకు ఫిర్యాదు చేసింది. పలుమార్లు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానంతో ఇంటికి వచ్చి చూసే సరికే ఆత్మహత్య చేసుకొని కనిపించాడని ఫిర్యాదులో చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో కోడిగుడ్లు ధ్వంసం



ధ్వంసం చేసిన కోడిగుడ్లు, వస్తువులు

పరకాల : గుర్తుతెలియని వ్యక్తులు అంగన్‌వాడీ కేంద్రంపై దాడి చేసి కోడిగుడ్లు, వస్తువులు ధ్వంసం చేసిన సంఘటన మండలంలోని కామారెడ్డిపల్లి గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. శనివారం సాయంత్రం అంగన్‌వాడీ టీచర్ దంచనాల రజిత కేంద్రాన్ని మూసివేసి ఇంటికి వెళ్లింది. రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు అంగన్‌వాడీ కేంద్రం తలుపులు తెరిచి అందులో ఉన్న కోడిగుడ్లు, చిన్నారులకు సంబంధించిన వస్తువులు ధ్వంసం చేయడంతో పాటు 25 లీటర్ల పాల ప్యాకెట్లను పారబోశారు. ఈ ఘటనపై అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు రజిత పరకాల పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎవరైనా కావాలనే చేశారా.. ఆకతాయిలా పనా అనే కోణంలో విచారణ చేస్తున్నారు.

ఆదమరిస్తే.. అంతే సంగతులు



మద్దెలవాగుపై రక్షణ గోడలు లేక ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు

- ప్రమాదకరంగా మద్దెలవాగు కల్వర్టు

వేలేరు : వాహనదారులు, ప్రయాణికులు, స్థానికులు అజాగ్రత్తగా వాహనం నడిపితే అంతే సంగతులు.. మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి మద్దెలవాగుపై ఉన్న కల్వర్టుకు రక్షణ గోడలు లేకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. రాత్రివేళల్లో కల్వర్టుపై నుంచి రాకపోకలు సాగించాలంటే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. గతేడాది రూ.35 కోట్లతో ధర్మసాగర్ మండలం సాయిపేట క్రాస్ రోడ్డు నుంచి వేలేరు మండల కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మించారు. కానీ వేలేరుకు సమీపంలో ఉన్న కల్వర్టుపై సీసీ రోడ్డు నిర్మించి, కల్వర్టుకు రక్షణ గోడలు ఏర్పాటు చేయలేదు. నిత్యం రహదారిపై వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రోడ్డు నిర్మాణ సమయంలో సంబంధిత కాంట్రాక్టర్ కల్వర్టుపై రక్షణ గోడలు నిర్మించకపోవడంతో ప్రయాణికులు అజాగ్రతతో వాహనం నడిపితే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. కల్వర్టుకు రక్షణ గోడలు లేకపోవడంతో ఈ మార్గంలో వెళ్లే కొత్తవారు రాత్రి సమయంలో ప్రయాణిస్తే ప్రమాదాలబారిన పడే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టుపై రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని వాహనదారులు, ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

రక్షణ గోడ నిర్మించాలి



హనుమకొండ నుంచి వేలేరు మండలానికి వచ్చే ప్రధాన రహదారిపై ఉన్న మద్దెల వాగు కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. రోడ్డు నిర్మాణం సమయంలో కాంట్రాక్టర్ కల్వర్టుపై రక్షణ గోడలు నిర్మించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వెంటనే సంబంధిత శాఖ అధికారులు స్పందించి కల్వర్టుపై రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి.

- శ్రీనివాస్, వేలేరు

ఉద్యోగికి విరమణ తప్పనిసరి



ఖిలా వరంగల్: ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం శరంగల్ శివనగర్‌లోని పద్మశాలి కమ్యూనిటీహాల్‌లో పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో బుధారపు భాస్కర్ అధ్యక్షతన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బత్తుల సత్యనారాయణ పదవీ విరమణ సన్మానోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ హాజరై సత్యనారాయణ, సంధ్యారాణి దంపతులను సన్మానించారు. ఈ సమావేశంలో అడెపు శ్యాం, గడ్డం రవి, మెరుగు అశోక్, బాసాని శ్రీనివాస్, శ్రీరామ్ రాజేష్, శ్రీరామ్ రాజేష్, రాజ్‌కుమార్, సాంబయ్య, రామారావు, బండి రమేష్, మనోహర్, వడ్డెపల్లి సతీష్, కిషన్, రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.





వంగపల్లి-మర్రిపల్లిగూడెం మార్గంలో ఎండిపోయిన చెట్లు

పొంచి ఉన్న ప్రమాదం

కమలాపూర్ : మండలంలోని వంగపల్లి నుంచి మర్రిపల్లిగూడెం గ్రామానికి వెళ్లే మార్గంలో వంగపల్లి శివారులో రహదారి పక్కనే ఎండిపోయి ఉన్న భారీ వృక్షాలు ప్రమాదకరంగా మారాయి. ఎండిన చెట్లు ఎప్పుడు, ఏ క్షణంలో కూలి మీద పడతాయో, విరిగి పడతాయో తెలియని భయానక పరిస్థితి నెలకొంది. ఈ రోడ్డు గుండా నిత్యం వందలాది వాహనాలు, ప్రయాణికులు రాకపోకలు సాగించే ఈ మార్గంలో పూర్తిగా ఎండిపోయి ప్రధాన రహదారి పైకి ఒరిగి ప్రమాదకరంగా ఉన్నాయి. ఎండిపోయిన భారీ వృక్షాలను తక్షణమే తొలగించాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు. ఎలాంటి ప్రమాదం జరుగకముందే సంబంధిత అధికారులు స్పందించాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకే పోటీలు

హన్మకొండ చౌరస్తా: చిన్నారుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీలు ఉపకరిస్తాయని సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల అన్నారు. అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లోని నేరేళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో 11వ డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. 'సేవ్ గర్ల్ చైల్డ్' అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో 70మందికి పైగా చిన్నారులు పాల్గొని చిత్రాలను గీశారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల్లో ఆసక్తిని గుర్తించి ఆయా రంగంలో ప్రోత్సహించాలని అన్నారు. ఆడపిల్లలను ఇలానే పెంచాలని కాకుండా మగ పిల్లలను ఎలా పెంచకూడదో కూడా తెలుసుకోవాలని సూచించారు. అనంతరం డ్రాయింగ్ పోటీల్లో పాల్గొన్న చిన్నారులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఆర్టిస్ట్ రజనీకాంత్, కవయిత్రి ప్రసూన, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'ఎమ్మార్పీఎస్‌తోనే వర్గీకరణ సాధ్యం'

దామెర : ఎమ్మార్పీఎస్‌తోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమవుతుందని జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గోవింద రవికుమార్, ఎంఎస్‌ఎఫ్ జిల్లా నాయకుడు గోవిందు అభిలాష్, నాయకులు గోవిందు మహిపాల్, ఈదునూరి సెహ్వాగ్, జిల్లెల్ల విక్రాంత్, పాముల సతీష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

ధర్మసాగర్ : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలతో పాటు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గంగారపు శ్రీనివాస్ పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు పుట్ట దేవరాజ్, కొట్టె శివ, మట్టెడ బాలస్వామి, గుట్ట కళ్యాణ్, చిలుక రాజు, కొట్టె కళ్యాణ్, మాచర్ల బాబు, కొట్టె అంటోని, ఏసుట్ల గణేష్, గంగారపు చిన్ని, నక్క పవన్, కొట్టె భాస్కర్, నక్క శ్రీను, గంగారపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ సంఘం మండల అధ్యక్షుడు కనకం రాజయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ బొడ్డు శాంతి సాగర్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు రామంచ యేసు, అక్కల శంకర్, సారయ్య, మల్లయ్య, ప్రకాశ్, నవీన్, రాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



కమలాపూర్ : నినాదాలు చేస్తున్న నాయకులు



ఐనవోలు : జెండా ఆవిష్కరిస్తున్న నారాయణ

ఎల్కతుర్తి : ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం పురస్కరించుకొని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో, ఎల్కతుర్తి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబాల రవిందర్, బాబు, జడ్సన్, స్వరూప, సంపత్, సునీల్, మధుకర్, సురేష్, రజినీకర్, చింటూ, నాగరాజు, జేఏసీ చైర్మన్ డెగల సారయ్య, మొగిళి, రేనుకుంట్ల భిక్షపతి, మధుకర్, కండె సుధాకర్, నక్క సునీల్, సేరేష్, మహేందర్, స్వామి, కిషోర్, వెంకట్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కమలాపూర్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేశారు. ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ హాజరైన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పోడేటి రాజు మాదిగ, నాయకులు ఇనుముల చంద్రమౌళి, ఇసంపెల్లి రాజ్‌కుమార్, అనుదీప్, ప్రభాకర్, పుల్ల శాంతికుమార్, భిక్షపతి, కుమార్, సాగర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : మండలంలోని కొండపర్తి, వెంకటాపూర్ గ్రామాల్లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల అధికార ప్రతినిధి సింగారపు చంద్రమౌళి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్కల నారాయణ హాజరై జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో దర్గా సొసైటీ వైస్ చైర్మన్ మాదాసి బాబు, జిల్లా నాయకుడు కట్కూరి ప్రవీణ్, బీజేపీ నాయకులు మాదాసి ప్రణయ్, కట్కూరి అశోక్, గద్దల బాబు, ప్రభాకర్, అల్లం దాసు, రహీం, రజిని, వేణు, కట్కూరి రాజు, సుమన్, ఇంద్రసేన, చంటి, పరమేష్, శ్రీను, ఉదయ్, దాసు, అశోక్, ఐలయ్య పాల్గొన్నారు.


పరకాలలో..

పరకాల : ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం పరకాలలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల మురళి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ మేకల రాజవీర్, కౌన్సిలర్స్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

20న శ్రీవైష్ణవ సేవా సంఘం రజతోత్సవం

ఖిలా వరంగల్: ఈనెల 20న హైదరాబాద్‌లో జరిగే శ్రీవైష్ణవ సేవా సంఘం తెలంగాణ రజతోత్సవాలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు యాదగిరాచార్యులు పిలుపునిచ్చారు. ఈమేరకు ఆదివారం వరంగల్ ఫోర్ట్‌రోడ్డు శివనగర్‌లోని శ్రీవైష్ణవ సేవా సంఘం భవనంలో జిల్లా అధ్యక్షుడు వెలగలేటి సేనా చార్యుల అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రజితోత్సవ వేదికగా అర్చకులు, నిరుపేద, మధ్యతరగతి శ్రీవైష్ణవ బంధువుల సమస్యలపై చర్చించి, పరిష్కారం దిశగా పలు తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో బీఎన్ చారీ, బుచ్చమాచారీ, తిరువరంగం ప్రభాకర్, ఏవీఎల్ఎన్ చారీ, రంగాచార్యులు, డింగరి శ్రీకాంత్, శేషాచారి, గోవర్ధన్, శ్రీనివాస చారీ, మధు పాల్గొన్నారు.


శివశక్తి వినాయక ప్రతిష్ఠాపనోత్సం



సమావేశంలో మాట్లాడుతున్న దామోదర్

ఖిలా వరంగల్: ఆగస్టు 26న జరిగే శివశక్తి వినాయక ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తామని మాజీ కార్పొరేటర్ బైరబోయిన దామోదర్ యాదవ్ అన్నారు. ఈమేరకు ఆదివారం వరంగల్ ఫోర్ట్ రోడ్డు పెట్రోల్ బంక్ జంక్షన్‌లో ఉత్సవ కమిటీ ప్రతినిధి చెన్నూరి దేవేందర్, అచ్చ వినోద్‌కుమార్ అధ్యక్షతన శివ శక్తి వినాయక ప్రతిష్ఠాపన కమిటీ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా దామోదర్ యాదవ్ హాజరై మాట్లాడారు. ఆగస్టు 26 నుంచి 28వ తేదీ వరకు శ్రీగణపతి శివలింగం, నందీశ్వర సహిత పార్వతీ దేవీ విగ్రహాల పునఃప్రతిష్ఠాపన జరగనుందని, ప్రతిష్ఠాపనకు ప్రతి ఒక్కరూ సహాయ, సహకారాలు అందించాలని కోరారు. నాగవెళ్లి, చక్రధర్, సదానందం, భరత్, నర్సింహస్వామి, రాంహోహన్, రమేష్, నాగరాజు, నవీన్, చేరాలు, సురేష్, సుమన్, రంజిత్ పాల్గొన్నారు.

ఘనంగా బీరన్న బోనాలు



ఆత్మకూరు : మండలంలోని చౌళపల్లిలో కురుమ కులసంఘం ఆధ్వర్యంలో ఆదివారం బీరన్న బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్లతో ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుల పెద్దమనుషులు కొక్కరకొండ సూరయ్య, మాజీ సర్పంచ్ సవాయి రవి, కొక్కరకొండ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.